



18 సంవత్సరాలు

సూర్య
సిటీ దినపత్రిక
www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 01 జనవరి 2025 : పేజీలు 8

## గాలివీడు ఎంపిడిఓపై
# దాడి హేయనీయం


**భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటాం.**
**ప్రభుత్వ ఉద్యోగుల వల్లే కూటమి ప్రభుత్వం ఏర్పడింది**
**రాష్ట్ర రవాణా యువజన క్రీడా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



కడప, మేజర్‌న్యూస్: గాలివీడు ఎంపిడిఓపై దాడి జరిగిన సంఘటన హేయనీయమైన దని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటాని రాష్ట్ర రవాణా యువజన క్రీడా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించి దాడి జరిగిన సంఘటన హేయనీయమైన దని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటాని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్య త్తులో ఎక్కడ జరగకుండా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సంఘటనలు ఎక్కడ జరిగిన సహించేది లేదని హెచ్చరించారు. తొలుత దాడిలో గాయపడిన గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును ఎలాంటి ఆందోళనకు గురి కాకూడదని మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం రిమ్స్ ఆస్పత్రి వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో రిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్, జడ్పీ సీఈవో ఓబులమ్మ, వైద్యులు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలను ధనికులు చేయడమే ముఖ్యమంత్రి ఉద్దేశం

**చమర్తి జగన్మోహన్ రాజు**



వార్త 4లో

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



సంబేపల్లి- మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం, సంబేపల్లి మండలం, నారాయణరెడ్డిగారిపల్లె లోని సచివాలయం నందు రెవిన్యూ సరస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన ంంత్రి మండిపల్లి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, 22 శాతం భూముల అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి అధికారి రెవెన్యూ సదస్సులలో భాగస్వాములై చిత్తశుద్ధితో భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు ,రాబోయే రోజులలో జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు సిబ్బంది తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు. అనంతరం మంత్రి బాధితుల నుంచి ఆర్జీలు స్వీకరించారు.

# పింఛన్దారుల ముఖంలో ఆనందం చూడడమే కూటం ప్రభుత్వ లక్ష్యం

### కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల కాలంలో ఒక్కరోజు ముందస్తుగా మూడోసారి పింఛన్ పంపిణీ
### టిడిపి పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా పింఛన్దారుల ముఖంలో ఆనందం చూడడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలల కాల వ్యవధిలో మూడుసార్లు ఒక్కరోజు ముందుగా పింఛన్ పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా పింఛన్దారులకు ఎటువంటి ఆటంకం కలవకుండా పెన్షన్ టెన్షన్ లేకుండా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుందని, పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడవ నెల పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతుందని, కోడికూత కూయక ముందే గత ప్రభుత్వ హయాంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా పింఛన్ పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే వారు ఈరోజు వాలంటీర్ వ్యవస్థ లేక పోయినప్పటికీ సచివాలయ ఉద్యోగ వ్యవస్థతో అర్హత కలిగిన పింఛన్ దారులు ఉదయం నిద్రలేవకముందే ఇంటి ముందరకు వచ్చి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వము దేనిని, కూటమి ప్రభుత్వం చేసిన మేలు చెప్పుకోవడానికి మాకు పెన్షన్ల పంపిణీ ఓ వేదికల ఉందని, కానీ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం అసెంబ్లీకి వెళ్లడం మానేసి, విద్యుత్ చార్జీలు పెంచుతున్నామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయడం విడ్డురంగా ఉందని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యుత్ వ్యవస్థలను విచ్చినం చేయడం వల్లే చార్జీలు పెంచాల్సి వచ్చిందని ఆయనకు తెలియదా అని ప్రశ్నిస్తూ, ఆయన్ను పులివెందుల ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపారు, ఇలా చార్జీలు పెంచారంటూ కార్యాలయాల ముందు ఆందోళన చేసే బదులు ఆయన చెప్పుకునేది ఏమైనా ఉంటే అసెంబ్లీకి వెళ్లి చెప్పాలి, అసెంబ్లీకి వెళ్లకపోవడం వల్ల మిగిలిన పదిమంది ఎమ్మెల్యేలు ఆందోళనకు గురవుతున్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఆవేదన చెందుతున్నారు.కాబట్టి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలు కూడా చెప్పాలి. ఇలా అవస్తవాలు చెప్పడం ఇకనైనా మానుకోవాలని హితువు పలికారు ఈ కార్యక్రమంలో పింఛన్ పంపిణీ దారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో నూతన సంవత్సరాన్ని స్వాగతించిన యోగాలయ ఆర్జీయూకే ఇడుపులపాయ



వేంపల్లి, మేజర్‌న్యూస్: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఆర్కేవీ ప్రాంగణంలో ఇటీవల జరిగిన మొదటి ప్రపంచ ధ్యాన దినోత్సవానికి కొనసాగింపుగా, విద్యార్థుల యొక్క ఉన్నతికి, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ఉద్దేశిస్తూ యోగాలయ ఆధ్వర్యంలో ధ్యాన సరస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంచాలకులు కుమార స్వామి గుప్త మాట్లాడుతూ, విద్యార్థి దశలో ధ్యానం చేయడం వలన నేటి కాలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడులను, ఆందోళ నలను అధిగమించవచ్చని పేర్కొన్నారు. ధ్యానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను, తగు ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను ఈశ్వరీ దంపతులు విద్యార్థులకు తెలియజేస్తూ, విద్యార్థుల చేత కొంత సమయం ధ్యానం చేయించారు. వీరు మాట్లాడుతూ, ధ్యానం చేయడం ద్వారా తను జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు, ఆరోగ్యంతో కూ డిన ఆనందకరమైన జీవనాన్ని ప్రతి ఒక్కరూ పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డీన్ ఆఫ్ అకాడమిక్స్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ధ్యానం చేయడం వలన సమయాన్ని సద్వినియోగం పరచుకోవడమే కాక, తమ జీవిత లక్ష్యాలను చేరుకోవడంలో సఫలీకృతం అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ పి.రవికుమార్, ఎన్ఎస్–ఎస్ కోఆర్డినేటర్ దీప్తి, యోగా అధ్యాపకురాలు వి.లక్ష్మీ భారతి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఈశ్వరీ దంపతులకు తమ అభినందన లు తెలియజేస్తూ, 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరాన్ని ధ్యానంతో ఆహ్వానించారు.

# రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ(దూరపు పరుగు) పోటీలకు విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థుల ఎంపిక



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరులో డిసెంబర్ నెలలో 29న నిర్వహించినటువంటి జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో పట్టణంలోని విశుద్ధతి స్కూల్ విద్యార్థి ఎస్ నాసిర్ పాల్గొని ఉత్తమ ప్రతిభను కనపరిచి రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యాడని పాఠశాల కరస్పాండెంట్ మా రెడ్డి పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిమిళ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు చదువులోనే కాక క్రీడలలో కూడా మంచి నైపుణ్యం సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని క్రీడలలో పాల్గొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎస్ నాసిర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి %డ% కుబ్రా, పిఈటి సంజీవ మరియు షాహినా, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయండి

### హిందుత్వ సంస్థల ప్రతినిధులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : జనవరి 5వ తేదీ న విజయవాడలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగే హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందుత్వ సంస్థల ప్రతినిధులు ఫణిరావు, శ్రీనివాస్ రెడ్డి, కశ్యప్ రెడ్డి, బాల రంగయ్య, సుమంత్ రెడ్డి , రాఘవరెడ్డి విలేకరుల సమావేశంలో కోరారు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ స్వాధీనం నుండి విముక్తం చేయడానికి ఈ హైందవ శంఖారావం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జనవరి 4వ తేదీ రాత్రికి 8 గంటలకు కడప నుండి ప్రొద్దుటూరు జమ్మలమడుగు గిద్దలూరు మీదుగా విజయవాడకు ప్రత్యేక ట్రైన్ ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా పోరుమామిళ్ల కేంద్రంగా నాలుగు బస్సులు బయలుదేరుతాయని వారు తెలిపారు. ఈ 94405 76622, 8008764133. ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని వారు తెలిపారు.

# మైదుకూరు భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా వడ్ల దేవేంద్ర



మైదుకూరు. మేజర్‌న్యూస్: మైదుకూరు పట్టణము మైదుకూరు భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు గా వడ్ల దేవేంద్ర ని నియమించినట్లు భాజపా జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనాధ రెడ్డి గారు ప్రకటించారు. మండల పరిధి లోని మైదుకూరు బిజెపి కార్యాలయంలో క్రియా శీల క సభ్యులు,మరియు బూతు కమిటీ అధ్యక్షులు అందరు కలిసి ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీనాధ రెడ్డి, రిటర్నింగ్ అధికారి లక్ష్మి దేవి,అసెంబ్లీ కన్వీనర్ మాచ నూరు సుబ్బారాయుడు, మాజీ మండల అధ్యక్షులు ఆర్.రామ కృష్ణ, మాచ నూరు సుధాకర్,బండి శీను హాజరు అయ్యారు. మాచ నూరు సుబ్బారాయుడు మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతులు అయిన దేవేంద్రను ఎన్నుకొన్నా మని ఆయన సారథ్యములో పట్టణములో బీజేపీ బలపడుతుందని అశాభావం వ్యక్తం చేసారు.

# వైభవంగా పాఠశాల వార్షికోత్సవం



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు ఉన్నత పాఠశాల 62 వ వార్షికోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం పాఠశాల వ్యవస్థాపకులు మఠం గంగిరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభావేదిక ను దాత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి. వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు. సాయంత్రం పూర్వ ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రాంగణం కళకళలాడింది. పిమ్మట విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## పొలం పిలుస్తోందిలో నిమాస్త్రం తయారీ




పుల్లంపేట మండలంలోని రామసముద్రం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రబీకు సంబంధించిన ఈ పంట నమోదు రైతులందరూ కూడా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ తెలియజేయడం జరిగింది.ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి పి. మస్తాన్ మాట్లాడుతూ రైతులందరూ కూడా పకృతి వ్యవసాయం చేయాలని రైతు నరసింహనాయుడు పొలంలో ఐసిఆర్పి లోకేశ్వర్ రెడ్డి నీమాస్త్రం ఎలా చేయాలో డెమో చేసి రైతులకు వివరించడం జరిగింది. కూరగాయలు ఆకు కూరలను పకృతి వ్యవసాయ పద్ధతిలో పండించుకొని తినడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియజేయడం జరిగింది ప్రకృతి వ్యవసాయం లో ద్రవ జీవామృతం ఘనజీవామృతం కషాయాలు వాడడం వలన పురుగులు, తెగుళ్లను నివారించుకోవచ్చు ఈ విధంగా చేయడం వలన ఖర్చులు తగ్గించుకొని ఆదాయాన్ని పెంచుకోవచ్చు అని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది గాయత్రి, బి ప్రభాకర్ రైతులు పకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# రెవెన్యూ సదస్సులో పోతుల సాయినాథ్

ములకలచెరువు, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండలం నాయనచెరువు పల్లి నందు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పోతుల సాయినాథ్ పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో పోతుల సాయినాథ్ రెవెన్యూ అధికారులు గత ప్రభుత్వం లో భూకబ్జాలకు పాల్పడిన భూములకు సంబంధించిన మరియు గ్రామం నందు ఉన్న సమస్యలను తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ సమక్షంలో రెవెన్యూ శాఖ మరియు అధికార శాఖ ప్రభుత్వ అధికారులకు ప్రజలు అర్జీలను అందజేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పోతుల సాయినాథ్ మాట్లాడుతూ భూ సమస్య బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. అనుక్షణం ప్రజల మంచి కోసం అభివృద్ధి కోసం సంక్షేమం కోసం రక్షణ కోసం శ్రమిస్తున్న మనకూటమి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత కూడా ఇప్పుడు మన ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా గత ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిల్ యాక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకం తోనే రద్దు చేసింది. మీ భూమి మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించే లాగా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2024ను ప్రవేశపెట్టింది. ప్రతి యొక్క కుటుంబానికి భూమి అనేది ఒక భరోసా వారి బిడ్డల భవిష్యత్తుకు ప్రధాన ఆసరా ప్రతి కుటుంబం భూమిని ప్రాణంగా చూసుకుంటారు అయితే గత ఐదేళ్ల కాలంలో భూకబ్జాలు రికార్డు మార్పులు రి



సర్వేలు అంటూ ఎన్నో కష్టాలను తెచ్చిపెట్టింది దీంతో ప్రజలు తీవ్రక్షోభ అనుభవిస్తున్నారు ఈ సమస్యలను భూ సమస్యలను పరిష్కరించడానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహణకు కూటమి ప్రభుత్వం తలపెట్టింది. ప్రతి ఒక్క కుటుంబానికి వారి వారి భూములను తిరిగి తెచ్చే విధంగా కచ్చితంగా ప్రభుత్వం వారి కుటుంబాలకు తిరిగి కానుక లాగా ఇస్తుందని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వ అధికారుల దృష్టికి లేదా పోతుల సాయినాథ్ దృష్టికి తెచ్చిన వెంటనే సమస్యను పరిష్కారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు మరియు నాయనచెరువు పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు....

## నూతన సంవత్సరంలో ప్రజలు ఆనందంగా జీవించాలి






మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రజల జీవితాల్లోకి నూతన సంవత్సరం సరికొత్త కాంతులు తీసుకురావాలని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు.మంగళవారం 14వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.ముందుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా గారికి టిడిపి, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, నియోజకవర్గం ప్రజలందరికీ 2025 ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెన్షనర్లకి నూతన సంవత్సరం కానుక అందించారన్నారు.కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని వ్యవసాయం, వ్యాపారం లాభసాటిగా మారాలన్నారు.2024లో పాత జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకొని,2025లో కొత్త ఆలోచనల దిశగా అడుగులు వేయాలన్నారు.సీఎం చంద్రబాబునాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా నాయకత్వంలో మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో సరికొత్త పుంతలు తొక్కాలని ఆకాంక్షించారు.

## మామిడిలో పూత కొరకు ఉద్యాన అధికారుల సూచనలు



సిద్ధవటం మేజర్ న్యూస్ మండలంలోని మంగళవారం నాడు అట్లూరు,సిద్ధవటం మండలాలలోని మామిడి తోటలను ఉద్యాన అధికారి జయభరత్‌రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా ఐదు సంవత్సరాల పైబడిన మామిడి తోట ఉన్న రైతులు తప్పనిసరిగా బీమా కొరకు నమోదు చేసుకోవాలని తెలిపారు.సంబంధిత రైతు సేవ కేంద్రాలలో మోదు సర్టిఫికెట్‌తో పాటు మీసేవ కేంద్రాలలో మామిడి బీమా కొరకు నమోదు చేసుకోవచ్చు. ఈరోజు ఆఖరి తేదీ కావున మామిడి రైతులందరూ తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వర్షాలు తగ్గినందున మామిడిలో పూత కొరకు 13:0:45 ఏ 10 గ్రా ం జింక్ ఏ 1.5 గ్రా ం బోరాన్ ఏ 1 గ్రా ం కరాటే ఏ 1 మి.లీ ం సల్ఫర్ ఏ 3 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవలెను.పూత వచ్చిన తోటలలో తేలికపాటి తడులు ఇవ్వవలెను తేనె మంచు పురుగు నివారణ కొరకు సిఫారసు చేయబడిన పురుగు తెగుళ్ల మందులను పిచికారి చేయవలెను అని తెలిపారు కార్యక్రమంలో భాగంగా రైతు సేవ కేంద్ర సహాయకులు పాల్గొన్నారు.

## నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ సేవలు మున్ముందు మరింత విస్తరించాలి



మదనపల్లె, మేజర్ న్యూస్ : నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండరును కురవంక పంచాయతీ సర్పంచ్ పసుపులేటి చలపతి ఆవిష్కరించారు.మంగళవారం స్థానిక కురవంక గ్రామ పంచాయతీ సచివాలయం నందు నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది,పారిశుధ్య సిబ్బందికి స్థానిక ప్రజలకు క్యాలెండర్లు పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలకు, మదనపల్లి పట్టణ, నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ పంచాయతీ వార్డుమెంబర్ ఐటియుసి డివిజన్ కన్వీనర్ కృష్ణమూర్తి తన నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిఏటా క్యాలండర్లు ముద్రించి ఉచితంగా పంపిణి చేయడాన్ని అభినందించారు. కొత్త ఏడాదిలో ప్రజలందరికి సుఖ, సంతోషాలతోపాటు విజయాల పరంపరలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జి.కృష్ణమూర్తి మాట్లాడుతూ కార్మిక నాయకుడిగా, పేదల పక్షపాతిగా తాము అనవాయితీగా క్యాలండరును విడుదల చేయడం జరుగుతోందని పేర్కొన్నారు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్తఏడాది అన్నివర్గాల ప్రజలకు సంతోషాన్ని నింపాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్ కృష్ణ మూర్తి (కుట్టి), నాగరాజు, సచివాలయం కార్యదర్శి షబానా, బిల్ కలెక్టర్ ఆనంద్, పారిశుధ్య కార్మికులు నారాయణ, సురేష్, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో గొడవలు చేస్తే కఠిన చర్యలు : యస్ఐ



కేవి పల్లె మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా. కె.వి పల్లి మండలం నూతన సంవత్సర వేడుకల్లో గొడవలు చేస్తే చర్యలు తప్పవని యస్.ఐ. కె.వి పల్లి మండల ప్రజలను హెచ్చరించారు. యువత నూతన సంవత్సర వేడుకల్లో అధిక శబ్దాలు వచ్చే మోటార్ సైకిల్ మరియు ఇతర వాహనాలను నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ ప్రదేశా లలో మద్యం సేవించే వారిపైన కేసులు నమోదు చేస్తామని, డ్యాన్స్ ప్రోగ్రాములకు అనుమతులు లేవని, ప్రజలు బహిరంగ ప్రదేశాలలో గుంపులుగా లేకుండా శాంతియుత వాతా వరణములో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని మండల ప్రజలను ఆకాంక్షించారు. అలాగే మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ మండల్ కమిషన్ సిఫారస్తులను అమలు చేయాలని ధర్నా



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వివిధ ప్రజా సంఘాల సారథ్యంలో బిసి మండల కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కోరుతూ పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు అనంతరం డిటిలు సుబ్రమణ్యం విజయ్ కుమార్ రెడ్డికు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ రాయల్ బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బీసీ ఆర్థిక సామాజిక స్థితిగతులను మెరుగుపరచడానికి అప్పటి జనతా ప్రభుత్వం శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 1979లో బిపి మండల నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది 1980 డిసెంబర్ 31వ తేదీ మండల కమిషన్ తన నివేదిక సమర్పించగా వి. పి. సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు 1990లో కేంద్ర విద్యా సంస్థల్లో 27% రిజర్వేషన్ కల్పించారు దీన్ని 1993లో అమలు చేశారు మిగిలిన 39 సిఫారస్తులను ఇప్పటి వరకు సుమారు 44 సంవత్సరాలు అవుతున్న అమలు నోచుకోలేదు బీసీ మండల్ కమిషన్ సిఫారస్తులను వెంటనే అమలు చేయాలని వారు కోరారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజా సంఘాల నాయకులు గుర్రం నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగ ఫలాలు బీసీలకు అందేంతవరకు మా సహకారం ఉంటుందని అంతవరకు ఏపోరాటం కైనా సిద్ధమని తెలియ జేశారు. కార్యక్రమంలో చీకటిపల్లి రామాంజులు, నక్క వెంకటరమణ, మల్లేపల్లి రామచంద్రయ్య, రమేష్, రమణ, నారాయణ, జి.లోకోనాదం, రామకృష్ణ, రాజేష్, వి శివానందన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకులే విలేకరులు: ఎంపీ మిథున్ రెడ్డి



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ సమాజంలోని పాత్రికేయులు సేవకులని ప్రభుత్వానికి అధికారులకు వారదులుగా పనిచేస్తున్నారని రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు.ఆయన తిరుపతిలో సూర్య నేటి దిన పత్రికను ఆవిష్కరించిన అనం తరం మాట్లాడుతూ సూర్యా నేటి దినపత్రిక అనతికాలంలోనే ఉన్నత శిఖరాలకు చేరిందని వార్తలు సమాజం లోని అవినీతిని వెలికి తీస్తున్నదని సూర్య దినపత్రిక పట్ల పాఠకులు ఎంతో ఆసక్తిని చూపిస్తున్నారని ఎంపి మిథున్ రెడ్డి కొని యాడారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సిహెచ్ రమేష్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరానికి ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ సూర్యుని కిరణాలు ప్రజల మీద పడక ముందే రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్దిదారుల చెంతకు చేరుతున్నాయి. రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపా నంద రెడ్డి, శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్ నిద్రలేపి మరి భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. మంగళవారం రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పలు మండలాలలో ప్రజల కష్టాలు ఓపిగ్గా వింటూ వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. మంగళవారం పెనగలూరు మండలం, నల్లపు రెడ్డి పంచాయతీలలో సింగారెడ్డి పల్లి పంచాయితీ కంబాలకుంట గ్రామాలలో, ఓబులవారిపల్లి మండలం పంచాయతీలలో, కోడూరు మండలంలోని కొత్తబజార్, శాంతినగర్ కాలనీలలో చిట్వేల్ మండలంలోని తిరుమల శెట్టిపల్లి, నాగవరం పంచాయతీలో చొప్పవారి పల్లి గ్రామాలలో ఇంటింటికి పెన్షన్ స్వయంగా కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియో జకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అందజేశారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీ నాయకులు, ఎన్డీఏకుటమి నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఉర్లగడ్డ పోడులో అభివృద్ధి పనులు



రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని ఉర్లగడ్డపోడు గ్రామపంచాయతీలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టినట్లు గ్రామస్తులు డమ్ము రఘు, వైస్ సర్పంచి రాజా, ఓబుల్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్లు అత్యంత ఘోరంగా ఉండటంతో ఈ విషయాన్ని వైసిపి ఎమ్మెల్యే తమకు మార్గదర్శి కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో గ్రామం లో పూర్తి స్థాయిలో రోడ్లను వేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో కొర ముట్ల శ్రీనివాసులు సహకారం మరుపు రానిదని వారు పేర్కొన్నారు.

# అధ్యాపక వృత్తి పవిత్రమైనది



రైల్వే కోడూరు(రూరల్) మేజర్ న్యూస్ అధ్యాపక వృత్తి సమాజంలో పవిత్రమైనదని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బత్తిన గంగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన రైల్వే కోడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ కవిత భారతి పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బత్తిన గంగయ్య యాదవ్ సర్పంచ్, డి చంద్రశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ పి వెంకటసుబ్బయ్య, మాజీ చైర్మన్ దామోదర్ లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో బోధన చేసే సిబ్బంది పవిత్ర కలిగిన వారని వారి ద్వారా సిబ్బంది మార్గదర్శకులు అవుతారని ఆయన అన్నారు. ఉపాధ్యాయుల చేత విద్య పొందిన విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదుగుతారని సమాజం వారిని ఒక యంత్రంగా తయారు చేస్తున్నదని అన్నారు. ప్రతి ఒక ఉద్యోగికి పదవీ విరమణ సహజమేనని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ప్రసంగించి ఉపాధ్యాయురాలు కవిత భారతిని సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ



పుల్లంపేట, మేజర్ న్యూస్ ఉపాధ్యాయలోకానికి యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయమని పుల్లంపేట మండల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం పుల్లంపేట మెయిన్ స్కూల్ నందు యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్ రాజుగారు తిరుమల రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి సేవలు అందించడంలో యూటీఎఫ్ అగ్రభాగాన ఉండటం అభినంద నీయమన్నారు. యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాల్లో సైతం పాలుపంచుకుంటున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో విపత్తులు సంభవించిన పలు సందర్భాల్లోనూ, కరోనా సమయంలోనూ యుటిఎఫ్ ప్రజలకు అండగా నిలవటం సంతోషదాయకమన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తున్నదన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మోడల్ పేపర్లను రూపొందించి ఇటు విద్యార్థులకు, అటు ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించారు. ప్రతి ఏడాది యుటిఎఫ్‌చే రూపొందించబడే డైరీలు, క్యాలెండర్లు ఉపాధ్యాయు లకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంలోనే 50 వసంతాలను పూర్తిచేసుకుని స్వర్ణోత్సవ మహాసభ లను జరుపుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయులకు నాణ్యమైన సేవలందించేందుకు యుటిఎఫ్ పాటుపడాలని వారు కోరారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాంబశివరావు ఎస్వీ.రమణ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాలకు యుటిఎఫ్ దిక్సూచి లాంటిదని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి సి.వి.రమణమూర్తి మాట్లాడుతూ 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో ఉపాధ్యాయ లోకానికి ఎన్నో హక్కులను, సౌకర్యాలను సాధించి పెట్టిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా అవిరామంగా చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రతి ఏడాది యుటిఎఫ్ చే తయారయ్యే డైరీలు, క్యాలెండర్లు, స్టిక్కర్‌క్యాలెండర్లు, ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటున్నాయని తెలిపారు. కార్య క్రమంలో యుటిఎఫ్ మండల సహాధ్యక్షులు రాగాల. శ్రీనివాసులు, ట్రెజరర్ శంకరయ్య, నారాయణ, బబిత,భారతి, దాస్ పాల్గొన్నారు.

# నిరుపేదలను ధనికులు చేయడమే ముఖ్యమంత్రి ఉద్దేశం

సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం భాకరాపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అవ్వ తాతలకు ప్రతినెలా అందిస్తున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మంగళవారం ఉదయం టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా టీడీపీ అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు మాట్లాడుతూ పేద ప్రజలపై చంద్ర బాబుకు చిత్తశుద్ధి ఉండబట్టే డిసెంబర్ 31న అవ్వ తాతలకు దివ్యాంగులకు అర్హులైన వారందరికీ ఒకరోజు ముందే పింఛన్ పంపిణీ కార్యక్రమం చేశారని నిరుపేదలను ధనికులు చేయడమే మా కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే తెల్లవారక ముందే డోర్ కొట్టి అర్హులైన వారికి పింఛన్ అందిస్తున్నా మని, అధికారులు కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతి ఉద్యోగికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాడే రెడ్డయ్యనాయుడు, గిరి, యం.నరసింహులునాయుడు, శ్రీకాంత్‌నాయుడు, భాస్కర్‌నాయుడు, గ్రామ పంచాయతీ సిబ్బంది సందీప్, నరేష్‌కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు

# గంగమ్మకు జల హారతినిచ్చిన చమర్తి జగన్ మోహన్ రాజు





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ రాజంపేట నియోజకవర్గం, నందలూరు మండలం,పాటూరు గ్రామపంచాయతీ నందు పర్యటిస్తూ ముందుగా ఎర్ర చెరువు వద్ద ఇరిగేషన్ అధికారులతో కలిసి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు జల హారతి ఇచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు కుండ అలాంటి చెరువును చూసి వర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి చెరువులోకి నీరు చేరి ఆయకట్టు రైతులు సుభిక్షంగా ఉండడం శుభపరిణామం అని, చెరువుల రక్షణ కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ భవిష్యత్తులో ప్రతి చెరువుకు పూర్తిస్థాయి లో నీరందేలా చర్యలు చేపడతామని ఈసందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డిఈ మురళీకృష్ణ, జేఈ మధుసూదన్, మండల పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు,పాటూరు గ్రామ అధ్యక్షులు రమేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి శివ, నందలూరు సర్పంచ్ రాము, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంగాధర్, నందలూరు నీటి సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, నాయకులు ఎన్టీఆర్ శివ, బీమా మునుస్వామి, ఎంపీ రావు పెంచలయ్య, సుబ్బరాయుడు, శెట్టిశివ తిరుపాలు, శీను, వేణు నాగ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య శివయ్య, మురళి, నాగరాజు, గౌస్ బెగ్,రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీవో



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం ఎంపీ డీవో కార్యాలయం నందు మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు నేటి దిన పత్రిక సూర్య క్యాలెండర్ ను ఎంపీడీవో కెఆర్ఎం ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తమ కార్యాలయంలో మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలంటే దేశానికి పాత్రికేయులు ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రభుత్వాల అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వెంటనే ప్రజల సమస్యల పరిష్కరించడంలో సూర్య పత్రిక మొదటి స్థానంలో ఉన్నారని ఆయన తెలిపారు. 2025 సంవత్సరం ఒంటిమిట్ట మండలంలోని అధికారులు ప్రజలు గురువులు పాత్రికేయ సోదరులు సచివాలయం సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆ భగవంతుని ఆశీర్వాదం వల్ల ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. తమ పరిధిలో ఏ సమస్య వచ్చినా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సచివాలయం పరిధిలో ప్రజల సమస్యలు ప్రతి సోమవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం ఎఓ:బి. సోమశేఖర్ మాట్లాడుతూ సమాజం ముందుకు వెళ్లాలంటే స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువ కులు శ్రద్ధతో పట్టుదలతో ధైర్యంతో తల్లిదండ్రుల పట్ల సమాజం పట్ల ఓర్పు నేర్పు ఉండాలని యువకులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యా లయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ జి వరప్రసాదరావు జూనియర్ అసిస్టెంట్ హస్తా కరిష్మా టైపిస్ట్ సరస్వతి, ఎంపీటీసీ ఎస్ భాషా పాల్గొన్నారు.

# విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి

సంబేపల్లి మేజర్ న్యూస్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం సంబేపల్లి మండలం, దుద్యాల గ్రామంలో కోటిరెడ్డి ఇచ్చిన విందు భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు దుద్యాల గ్రామానికి చేరుకోగానే బాణాసంచా, డప్పు వాయిద్యాలు, గజమాలతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో మంత్రికి తెలిపారు. సమస్య లన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. అనంతరం దుద్యాల గ్రామం చిన్నకోడేవాళ్ళ పల్లె వద్ద ఉన్న పశు వైద్యశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు మంత్రి పశు వైద్యశాల దగ్గరికి వెళ్ళగానే కార్యాలయా నికి తాళాలు వేసి ఎవరూ లేకపోవడంతో మంత్రి తీవ్ర ఆగ్రహ వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం పశువర్ధశాఖ అభివృద్ధికి వేలకోట్ల రూపాయల ఖర్చు చేస్తుంటే ఇక్కడ పనిచేసే పశువుల డాక్టర్ వారి సిబ్బంది కార్యాలయానికి తాళాలు వేసి ఇళ్ల దగ్గర ఉండడం ఏమాత్రం మంచిది కాదని అన్నారు డాక్టర్‌కు ఫోన్ చేసి ఆసుపత్రి ఎందుకు తెరవలేదని అడిగి తెలుసుకున్నారు. మంత్రితో పశువుల కాపరులు మాట్లాడుతూ ఆసుపత్రికి సరిగా రాదని ఎప్పుడో తాళాలు వేసి ఉంటుందని ఆయన దృష్టికి తెచ్చారు అధికారిపై మీరు చర్యలు తీసుకోకపోతే పశువుల కాపర్లు పాడి రైతులకు ఇబ్బందిగా ఉంటుందని ఆమెపై చర్యలు తీసు కోవాలని వారు మంత్రికి తెలిపారు మంత్రి స్పందించి ఈ సమస్యను పరిశీలించి ఇకనుంచి రోజు పశువుల ఆసుపత్రి తెరిచి ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేనల్లుడు మౌర్య రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సుబ్బారెడ్డి మురళీధర్ రెడ్డి పలువురు మండల నాయకులు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
01 జనవరి 2025

# మొక్కలతో నూతన సంవత్సరాన్ని స్వాగతిద్దాం

### ప్లాస్టిక్ రహిత సమాజంగా రూపుదిద్దుదాం. పచ్చని మొక్కలతో పలకరించుకుందాం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,




పులివెందుల మేజర్‌న్యూస్ : మొక్కలతో నూతన సంవత్సరాన్ని స్వాగతిద్దమని, ప్లాస్టిక్ రహిత సమాజంగా రూపుదిద్దాలని, పచ్చని మొక్కలతో పలకరించుకుందామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పిలుపునిచ్చారు. ముందస్తు పులివెందుల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా 'ప్రాణం లేని బొకే కన్నా,ప్రాణం ఉన్న మొక్కే ముద్దని' విలువైన వస్తువులు, కానుకలు, గిఫ్ట్ ల ఇచ్చే బదులుగా పచ్చని మొక్క లతో శుభాకాంక్షలు తెలుపుకోవాలని అన్నారు. జె.వి.వి. ఆధ్వర్యంలో పి.సనావుల్లా, జాతీయ సమాచార కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక.. రూపొందిన లి"పచ్చదనంతో పలకరింపు..."గ్రీట్ విత్ గ్రీన్"లి అనే పోస్టర్ లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జె.వి.వి. తలపెట్టిన పచ్చదనంతో పలకరింపు, గ్రీట్ విత్ గ్రీన్ అనే కార్యక్రమం సమాజ హితమని , పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతి ఒక్కరూ ఈ నూతన సంవత్సరం శుభ సందర్భంగా ఒక మొక్క ను బహుమతి గా ఇవ్వాలని తద్వారా జీవరాశులకు, మనుషులకు అవసరమైన ప్రాణ వాయువు లభించి మానవ సమాజానికి మేలు చేసినవారు అవుతారని పేర్కొన్నారు. లిఈ కార్యక్రమం లో జె.వి.వి. జన విజ్ఞాన వేదిక నాయకులు.. యస్.యం.డి. యూనస్ , మహ్మద్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## కుందూ నదిలో మహిళ శవం లభ్యం



రాజుపాళెం,మేజర్‌న్యూస్ : మండలంలోని టంగుటూరు గ్రామ సమీపంలో ఉన్న కుందూనదిలో మంగళవారం గుర్తుతెలియని మహిళా శవం లభ్యమైనట్లు రాజుపాళెంఎ ఎస్ ఐ సిద్దయ్య తెలిపారు ఈ సంఘటనపై గ్రామ రెవెన్యూ అధికారి ఎస్. సరళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు కుందూనదిలో45-50 ఏళ్లమధ్య వయసులో ఉన్న మహిళ చనిపోయి నీటిలో తెలియాడుతుండగా కనుగొనడంతో విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## పులివెందుల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు




పులివెందుల మేజర్‌న్యూస్ నూతన సంవత్సరం 2025 ప్రజలందరికీ ఆనందాల సంవత్సరం కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, జి సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ లు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 2025లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అభిలషించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని, ఆ దిశగా అందరూ ముందుకు నడవాలని తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని తెలిపారు.

# జమ్మలమడుగు మున్సిపాలిటీ అభివృద్ధి మా ధ్యేయం

### కౌన్సిలర్లు సమన్వయగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు సమన్వయంగా పనిచేయాలని ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు జమ్మలమడుగు మున్సిపాలిటీ సమావేశ భవనంలో చైర్పర్సన్ వేల్పుల శివమ్మ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ జమ్మలమడుగు గ్రామపంచాయతీ నుంచి నగర పంచాయతీ మార్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. కానీ ప్రస్తుతం పెరిగిన జనాభా వల్ల మున్సిపాలిటీలో చేసే అభివృద్ధి కార్యక్రమాలతో ఖర్చులు పెరిగాయని దానికి అనుగుణంగా ఆదాయం పెంచే విధంగా కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సకాలంలో బిల్లులు వసూలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజురయ్యే నిధులను సకాలంలో సద్విని యోగం చేసుకొని రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు తదితర అభివృద్ధి పనులు చేయాలన్నారు. కొత్తకోణంలో ఆలోచించి జిల్లా కలెక్టర్ మరియు ముఖ్యమంత్రితో సంప్రదించి అయినా జమ్మలమడుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్థానని కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు తమ వార్డుల లోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నారీశక్తి వ్యక్తిగత రుణాలు 100 మందికి మంజూరు



వేముల మేజర్ న్యూస్: వేముల మండలంలోని డ్వాక్రా సంఘాల సభ్యుల జీవనోపాదుల మెరుగుదలకు 9కోట్ల 42 లక్షలు రుణాలను అనుసంధానం చేయడం జరిగిందని మంగళవారం ఉదయం వెలుగు డి అర్ డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పలు బ్యాంకు లను సందర్శించి మంజూరైనా రుణాలను వీలు ఐనంత త్వరగా డ్వాక్రా సభ్యులకు అందజేయాలనీ బ్యాంకు మేనేజర్ లను కోరారు.ఇందులో భాగంగా 2 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలను 5 కోట్ల 92 లక్షల శ్రీనిధి రుణాలను,నారీశక్తి 1 కోటి 25 లక్షలు రుణాలను, 25 లక్షలు సామజిక పెట్టుబడి నిధులు అనుసంధానం చేయడం జరిగినదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళల జీవనోపాధి మెరుగుదలకు ఆదాయ వనరులు పెంచుకోవడానికి చిరు వ్యాపారాల నిర్వహణకు బ్యాంకుల ద్వారా నారీశక్తి వ్యక్తిగత రుణాలను 100 మందికి మంజూరు చేయడం జరిగిందని వివరించారు. డ్వాక్రా సభ్యుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రేనుర్ నినాదంతో స్వయం సహాయక సంఘ సభ్యుల తలసరి ఆదాయము పెంచుకొనుటకు నిధుల తొడ్పాడు తయాన్ని అర్హత అవసరం ఉన్న ప్రతి మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలు సద్వినియోగం, తిరిగి చెల్లింపులు విధానాలలో డ్వాక్రా మహిళలకు అవగాహనా పెంచడానికి మండలం లోని డ్వాక్రా లీడర్లు గ్రామ సమాఖ్య కార్యవర్గం సభ్యులు గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లు హరికృష్ణ జయపాల్ జ్యోతి గంగరాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ రంగమును ప్రవేటీకరించద్దు

### దేశ వ్యాప్త పిలుపులో భాగముగా ఆర్టీపీపీ గేటు వద్ద స్ట్రగుల్ కమిటీ నిరసన



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : చండీగఢ్ విద్యుత్ సంస్థను అలాగే ఉత్తరప్రదేశ్ లోని పూర్వాంచల్ , దక్షిణాంచల్ ప్రాంతాల విద్యుత్ పంపిణి సంస్థలను ప్రవేటీకరించడానికి జరుగుతున్న ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయా రాష్టాల్లో విద్యుత్ ఉద్యోగులు , కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా విద్యుత్ సంఘాల దేశ వ్యాపిత నిరసన పిలుపులో భాగముగా ఆర్టీపీపీ పవర్ హౌస్ గేటు ఎదుట ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యములో ఉద్యోగులు కార్మికులు ప్లే కార్డ్స్ తో నినాదాలు చేస్తూ ఉదయము 8.30 గంటల నుండి 9.30 వరకు నిరసన తెలిపారు . ఈ సందర్భముగా స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి మాట్లాడుతూ దేశములో విద్యుత్ సంస్థల ఆస్తి సుమారు 85 లక్షల కోట్లని ఈ సంపదని ప్రవేటు సంస్థలకు , వ్యక్తులకు కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు . కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్ లో మొత్తం విద్యుత్ సంస్థను ఎమినెంట్ ఎలెక్ట్రిసిటీ లిమిటెడ్ అనే ప్రవేటు కంపెనీ కి కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. హర్యానా - పంజాబ్‌కి ఉమ్మడి రాజధానిగా కేంద్ర పాలిత చండీగఢ్ విద్యుత్ సంస్థ లాభాల్లోఉన్నప్పటికీ ప్రవేటీకరించడాన్ని అన్యాయమన్నారు. మన రాష్ట్రములో కూడా సోలార్ , విండ్ , రీవర్స్ పంపుడ్ హైడల్ ప్రొజక్ట్స్ ఎపి జెన్ కో ఆధ్వర్యములో కూడా ప్రవేటు సంస్థలకే గత ప్రభుత్వములో అప్పగించారని అన్నారు .లాభాలు వచ్చే ఎలాంటి ప్రాజెక్టులు జెన్ కో ఆధ్వర్యంలోనే ఉండాలని కూటమి ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని కోరుతున్నామని అన్నారు. ఈ నిరసనలో ఆర్టీపీపీ స్ట్రగుల్ కమిటీ నాయకులు పి. వెంకటస్వామి , జె ఆర్ మోహన్ సి.ఓ హరిఓబుళరెడ్డి యస్.జి .శేఖర్ ఏ.హమీద్, పి. చిన్నారెడ్డి, పి.గిరిబాబు, వి.గంగయ్య డి. పుల్లా రెడ్డి , నాగేంద్ర, వెంకట్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## కువైట్లో నీలకంఠరావుపేట వాసి మృతి

రామాపురం మేజర్ న్యూస్: బ్రతుకుతెరువు కోసం కువైట్ కి వెళ్లి గుండెపోటుతో ఆదివారం సయ్యద్ జియావద్దీన్ (47) గుండెపోటుతో మృతి చెందినట్లు కువైట్‌లో ఉన్న బంధువులు ద్వారా మృతిని కుటుంబీకులకు తెలిపినట్లు చెప్పారు. ఈయన గత 15 సంవత్సరాలుగా కువైట్‌కి వెళుతూ సంవత్సరానికి ఒకసారి ఇంటికి వస్తూ ఉండేవాడు. ఇతను కువైట్‌లో ఇంట్లో పనిమనిషి పనిచేసి కుటుం బాన్ని పోషించే వాడని కుటుంబీకులు తెలిపారు. కుటుంబీకులు అందరూ దిగ్భ్రాంతి చెందారు. శవాన్ని బుధవారం తన స్వగ్రానికి చేరుతుందని కుటుం భకులు తెలిపారు. మృతినికి భార్య ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని వారు తెలిపారు.

## మండలంలో 96.79 శాతం పెన్షన్లు పంపిణీ

రామాపురం మేజర్ న్యూస్: మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 96. 79శాతం జరిగినట్లు ఎంపీడీవో జాషువా తెలిపారు. మండలంలోని 13 పంచాయతీలలో ఉదయం 5 గంటల నుండి సచివాలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు దివ్యాంగులకు వితంతువులకు పెన్షన్లు అందజేశారు. గ్రామాల వారిగా పింఛన్ పంపిణీ శాతం. కుమ్మరపల్లి 99.9. చిట్లూరు 98.48. నీలకంఠరావుపేట 98 .1. కల్పనాయుని చెరువు. 98 గువ్వల చెరువు 97.91 బండపల్లి 97.59 సరస్వతి పల్లి 97. 45 నల్లగుట్టపల్లి 97.1 హసనాపురం 96.79. గోపగుడిపల్లి 96.05. సుద్దమల్ల 95.35 రాచపల్లి 94.54. సూర్యనారాయణపురం93.24 శాతం కొత్త సంవత్సరం ముందు రోజునే ప్రభుత్వం పెన్షన్ అందజేయడంపై వృద్ధులు. దివ్యాంగులు. వితంతువులు. సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒకటవ తేదీ ఆదివారం వస్తే ముందు రోజు పెన్షన్లు అందజేసిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి రుణ పడి ఉంటాం అన్నారు.

## సరికొత్త ఆలోచనలు,ఆశయాలతో ముందుకు సాగాలి

### మదనపల్లి వైకాపా ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్



మదనపల్లెటౌన్, మేజర్‌న్యూస్ : మదనపల్లె నియోజకవర్గ ప్రజలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మదనపల్లె వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మదనపల్లె వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు నూతన సంవత్సరంలో అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి శుభాలు కలిగి,రైతులు పాడి పంటలతో తులతూగాలని భగవంతుడుని ప్రార్థించినట్లు తెలిపారు.నూతన సంవత్సరంలో కూటమి ప్రభుత్వం 6 గ్యారెంటీలు అమలు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో వ్యాపార రంగం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## 2న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి సమావేశం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మండలం, నిమ్మనపల్లి రోడ్డు గంగన్నగారి పల్లె వద్ద హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కోసం తల పెట్టిన బహిరంగసభను జయప్రదం చేయాలని మాజీ సైని కుల సంక్షేమ సంఘం మదనపల్లి డివిజన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసుల నాయుడు పిలుపునిచ్చారు. 18 సంవత్స రాల క్రితం లక్షమంది సంతకాల సేకరణతో ఆరు ఎకరాల 71 సెంట్లు ప్రభుత్వ భూమిని ఎన్నో వ్యయప్రయాసలోర్చి సాధించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ స్మశాన వాటికలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి గాను జనవరి రెండవ తేదీ ఉదయం 11 గంటలకు జరిగే బహిరంగ సమా వేశానికి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా హాజరువుతున్నట్లు తెలిపారు. కులాలు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. స్మశాన వాటికనే చిన్నచూపు చూడకుండా పెద్దఎత్తున సభకు హాజరు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్సీ కులగణన సక్రమంగా నిర్వహించండి



కెవిపల్లి మేజర్‌న్యూస్ ఎస్సీ షెడ్యూల్ కులాల కులగణన సక్రమంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్సీ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ తెలిపారు ఈ మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ ఓఆర్డి లతీఫ్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ అములకై 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాప కులు మహాజననేత మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటాలు చేస్తున్నా రని దీంతో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ ఏడాది ఆగస్టు ఒకటో తేదీన షెడ్యూల్ కులాలు వర్గీకరణ రాష్ట్రాలకు పరిమితం చేస్తూ రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఆదేశించడం జరిగింది దీంతో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేయడానికి ఏక్ సభ కమిషన్ రాజు రంజన్ మిశ్రాను ఏర్పాటు చేసిందని సచివాలయాల ద్వారా ఎస్సీల కుల గలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించడం జరిగింది కానీ కొన్ని సచివాలయాల్లో సిబ్బంది షెడ్యూల్ కులాల లిస్టును నోటీసు బోర్డులకి పరిమితం చేసి పరిశీలనలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇకనైనా సచివాలయ సిబ్బంది ఎస్సీ గ్రామాలకు వెళ్లి సబ్ కాస్ట్ వైస్ పరిశీలన చేసి ఒకవేళ పేర్లు ఉండి కులము పేరు పొరపాటున ఎంట్రీ పడి ఉంటే కరెక్షన్ చేసి, మనసులు ఉండి పేర్లే లేకుంటే ఎంట్రీ చేయాలని తెలియ జేశారు. కార్యక్రమంలో పీలేరు ఎమ్ఆర్పిఎస్ యువ నాయకులు గండికోట రెడ్డి కుమార్, నరసింహ, రాము, గంగాధర్ పాల్గొన్నారు.

## కోళ్ల షెడ్లను పరిశీలించిన ఏపీడి, ఎంపీడీవో



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల్లో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా పంచాయతీల్లో కోళ్ల పెంపక షెడ్లు మంజూరు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లబ్ధిదారులకు మంజూరైన కోళ్ల పెంపక షెడ్ల నూతన నిర్మాణాలను మంగళవారం ఎంపీడీవో ప్రసాద్, ఏపీ డి సోమశేఖర్ రెడ్డి ఉపాధి సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మంజూరైన కోళ్ల పెంపక షెడ్లు నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు.కార్యక్రమంలో ఉపాధిసిబ్బంది లబ్ధిదారులు ఉన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ హబ్‌గా తంబళ్లపల్లె



తంబళ్లపల్లె మేజర్ న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం భవిష్యత్తులో స్కిల్ డెవలప్మెంట్ హబ్‌గా మారడం ఖాయంగా కనిపిస్తోంది. మంగళవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘాస్వరూప్ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి నాగార్జునతో తంబళ్లపల్లెలో పర్యటించారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు టిఎన్ బంగ్లాను పరిశీలించారు. తంబళ్లపల్లెలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు అయితే మహిళలకు కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణ, పురుషులకు ఎలక్ట్రికల్, ఫిట్టర్, వెల్డర్, టర్నర్, పలు వృత్తి విద్యా కోర్సులకు శిక్షణ, స్థానిక ఐటిఐకి అను సంధానంగా కోర్సులతోపాటు విశ్వకర్మ పథకంలోని పూర్తి విద్యా కోర్సులకు శిక్షణ ఇచ్చి భవిష్యత్తులో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు లక్ష్యమని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి నాగార్జున విలేకరులకు తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట తాసిల్దార్ హరిప్రసాద్, ఆర్ఐ ముద్దుకృష్ణ, సర్వేయర్ గణేష్, స్కిల్ డెవల ప్మెంట్ సిబ్బంది ఆరీఫ్, చౌడయ్య రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ. 30 వేల ఆర్థిక సహాయం



ములకలచెరువు, మేజర్ న్యూస్:తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండలం కోనేటివారి పల్లి గ్రామం ఏసువారిపల్లికి చెందిన ఏసు భాగ్యమ్మ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రి నందు చికిత్స పొంది ఆ చికిత్సకు అయిన ఖర్చును మన తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకల చెరువు నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి సీఎం రిలీఫ్ ఫండ్‌కి అర్జీ పెట్టుకోవడం జరిగింది. ప్రతి ఇంట్లో పెద్ద కొడుకుగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆసుపత్రి ఖర్చులకోసం 30 వేల రూపాయలు మంజూరు చేయడము జరిగింది ఈ మొత్తాన్ని చెక్కు ద్వారా ఈరోజు మన తంబళ్లపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి చేతుల మీదుగా ఏసు భాగ్యమ్మ ను అందుకోవడం జరిగింది. సమావేశంలో యేసు భాగ్యమ్మ చంద్రబాబు నాయుడు, దాసరిపల్లి జయచంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు. సమావేశంలో యేసు భాగ్యమ్మ, ఎక్స్ సర్పంచ్ ఎర్రగుడి సురేష్, మస్తాన్‌రెడ్డి, ఎం రామమూర్తి, బి చిన్నకృష్ణ, ఎర్రంరెడ్డి, లక్ష్మన్న, సుబ్బి నాయుడు పాల్గొన్నారు.

## నల్లగుట్ట పల్లి దళితవాడలో పౌర హక్కుల దినోత్సవం



రామాపురం మేజర్ న్యూస్ మండలంలోని నల్లగుట్టపల్లి దళితవాడలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దళితుల పౌరహక్కులు చట్టాలు గురించి ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన వారి హక్కులు, సమస్యలను ఏవిధంగా పరిష్కరించుకోవాలి అనే విషయాలపై దళితులకు వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ సమత్ ఖాన్, విఆర్ఓ , కోర్టు కానిస్టేబుల్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

## పెన్షనుదారుల్లో ఉప్పొంగిన ఆనందం



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : నూతన సంవత్సరం వేళ... పెన్షనుదారుల్లో ఆనంద హేళ నెలకొంది. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఒకటో వార్డు పరిధిలో ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా సూచనల మేరకు టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,వార్డు ఇంచార్జ్ కంచర్ల మల్లికార్జున నాయుడు, అధ్యక్షుడు డ్యాన్స్ రెడ్డెప్ప ఆధ్వర్యంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీలో భాగంగా లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పెన్షన్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా కల్పించారన్నారు.ఎన్నడూ లేని విధంగా పెన్షన్లు పెంచి సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు.

### ప్రకటన

అన్నమయ్య జిల్లా టి.సుండుపల్లిమండలం తిమ్మసముద్రం గ్రామం కమ్మపాలెం గ్రామంలో వెలసిన శ్రీ రామాలయంను దేవాదాయచట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు రాయచోటిలోని అన్నమయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆ ఏఈపై చర్యలేవి

**ఆధారాలతో సహా నిరూపితమైనా చర్యలు తీసుకోవడంలో జాప్యం**
**రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలన్న ఎన్నికల ఉపఅధికారి**
**నేటి వరకు కానరాని చర్యలు**

సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లె మండలం తిమ్మ సముద్రం గ్రామంలో ఇటీవల జరిగిన ఊట చెరువు ఎన్నికలలో అవకతవకలు జరిగినట్లు వార్తా కథనాలలో ప్రసారం అవ్వడం, సదరు అంశంపై ఇరిగేషన్ డియి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ వేయడం రెండు రోజుల్లో నివేదిక తప్పనిసరిగా ఇవ్వాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని జిల్లా ఉప ఎన్నికల అధికారి ఈఈ వెంకటరామయ్య ఒక జీవో కలెక్టర్ విడుదల చేయడం చకచకా జరిగిపోయాయి. అయితే సదరు విచారణ అధికారి మాత్రం జీవో ప్రకారం ఉన్న రెండు రోజులలో కాకుండా తీరికగా ఓపిక చేసుకుని కాలయాపన చేస్తూ విచారణ చేయడం, సదరు అంశంపై నివేదికను జిల్లా ఎన్నికల ఉప అధికారి ఈ ఈ వెంకట్రామయ్యకు పంపించడం జరిగిపోయాయి. అయితే నేటి వరకు ముగ్గురు పిల్లల తండ్రికి తెలిసి ఎన్నికలో గెలుపొందినట్లు నియామక పత్రం ఇచ్చిన గ్రామ ఎన్నికల అధికారి ప్రసాద్ పై చర్యలు మాత్రం శూన్యంగా కనిపిస్తూ ఉన్నాయి. సదురు ఎన్నికల అధికారి మాత్రం తనకేమీ కాదన్నట్లు, నన్నెవరూ ఏం పీకలేరు అన్నట్లు ప్రవర్తిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రతిపక్షంగా పోటీ చేసినటువంటి తెదేపా నాయకులు పదేపదే లేవనెత్తిన ముగ్గురు పిల్లల అంశాన్ని కాదని సదరు వ్యక్తులను గెలుపొందినట్లు ప్రకటించిన అంశం బహిరంగంగానే కనిపిస్తున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ ఉండడం అధికారులకు కూడా భారీ స్థాయిలో ముడుపులు ముట్టినట్లు పలువురు పాత తెలుగుదేశం పార్టీ నాయకులు బహిరంగంగానే గుసగుసలాడు కుంటూ ఉన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన నిర్వహించాల్సిన ఎన్నికలను సైతం తమకు ఇష్టం వచ్చిన రీతిలో నిర్వహించిన ఎన్నికల అధికారిని కానీ సదరు ఎన్నికను గాని ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం తీసుకోపోవడం శోచనీయంగా ఉన్న ఘటనగా పలువురు ప్రముఖులు విమర్శిస్తున్నారు. కలెక్టర్ కళ్ళను సైతం కప్పే ప్రయత్నం ఈ వెంకట్రామయ్య డిఇ మురళీకృష్ణ ఆధ్వర్యంలో కొనసాగుతోందని. ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కే ప్రయత్నం కొనసాగుతోందని సదరు ఎన్నికలు నిశితంగా దగ్గరగా గమనించిన గ్రామ ప్రజలు బహిరంగంగానే విమర్శలు చేస్తూ ఉన్నారు.

# ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



సంబేపల్లి-మేజర్ న్యూస్ సంబేపల్లి మండలం, ఎర్ర గుంట్ల కస్తూరిబా గాంధీ పాఠశాల నందు నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించి గ్రామాలను ఆదర్శ తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు, ఏర్పాటు చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ సమాజంలోని విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైరంతో ముందుకు సాగాలని అన్నమయ్య కలెక్టర్ శ్రీధర్ చామకూరి రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం రైల్వే కోడూరు పట్టణంలోని హెచ్‌ఎంఎం హైస్కూల్ నందు అలిం కోకంపెనీ హైదరాబాద్, అన్న మయ్య జిల్లా యంత్రాంగం సమన్వయంతో 335 మంది విభిన్న ప్రతిభావంతులకు 667 సహాయ ఉప కరణములను 55 లక్షల వ్యయంతో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో పాల్గొని కార్య క్రమాలలో ముందుకు సాగాలని కృంగిపోవడం వదిలివేయాలని వారు అన్నారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వం వారికి అన్ని అవసరాలను తీర్చేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ఎటువంటి కార్య క్రమాల ద్వారా వారికి ఎంతో ఉపకరిస్తున్నదని వారు అన్నారు. ఎంతో మంది ఈ కార్యక్రమానికి వచ్చి వారికవసరమైన పరికరాలను తీసుకెళ్లడం ఎంతో సంతోషాన్నిచ్చిందని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న పథకాలలో రాయితీలు, పెన్షన్లు అందరికీ అందుబాటులో ప్రభుత్వం అందిస్తున్నదని వారు అన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సంచాలకులు రవి ప్రకాష్ రెడ్డి, స్థానిక గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ ప్రార్ధసారథి, మల్లు నర్సారెడ్డి, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధులు సంక్షేమ శాఖ విజయవాడ శ్రీకృష్ణ కిషోర్, సహాయ సంచాలకులు వైయస్సార్, అన్నమయ్య ఎండిఓ నాగార్జున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాలివీడు ఎంపీడీవోని పరామర్శించిన మంత్రి మండిపల్లి, జిల్లా అధ్యక్షులు చమర్తి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీవైసిపి అల్లరిమూకల దాడిలో గాయపడి కడప రిమ్స్ హాస్పిటల్ నందు ఐసీయూలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, కడప జిల్లా జడ్పీ సీఈవో ఓబులమ్మ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఎంపీడీవోకు ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి నాయకులకు వ్యవస్థలు, అధికారులు అంటే లెక్క లేదని, ఒక దళిత ఎంపీడీవో విధుల్లో ఉండగా నిబంధనలకు విరుద్ధంగా సహకరించలేదని ఉద్దేశంతో భౌతిక దాడి చేయడం చూస్తుంటే వైసీపీ నాయకులు ప్రవర్తన ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఇలా ప్రవర్తిస్తున్నారు అంటే అధికారంలో ఉన్నప్పుడు ఎంతమంది అధికారులు ఎన్ని బాధలు పడి ఉంటారో అర్థం చేసుకోవాలని, అధికారులపై దాడి చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారు తెలియజేశారు.

# సుందరీకరణలో బాగంగా అక్రమ నిర్మాణాలు తొలగింపు...!





బద్వేల్ మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో సుందరీకరణ లో భాగంగాసిద్దవటం రోడ్డులో మంగళవారం మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలు ఓతొలగించిన మునిసిపల్ సిబ్బంది. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రధాన రహదారి సమీపంలోకి అక్రమ నిర్మాణాలు చేపట్టడం ద్వారా ట్రాఫిక్ కి అంతరాయం కలిగి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిర్మాణదారులకుఅక్రమ నిర్మాణాలు స్వచ్ఛంధంగా తొలగించాలని ఇదివరకే చాలా చాలా సార్లు తెలియ చేసినప్పటికీ ఆక్రమణదారులు తొలగించే విషయంలో నిర్లక్ష్యం వహించడంతో మున్సిపల్ సిబ్బంది అక్రమ నిర్మాణాలను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన రహదారులు వెంబడి తమతమ దుకాణాల ముందు యజమానులు ఏవైనా అక్రమంగా నిర్మించి ఉంటే తక్షణమే స్వచ్ఛంధంగా తొలగించుకోవాలని అలా కాని పక్షంలో పురపాలక సిబ్బంది ద్వారా తొలగించడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా రోడ్డుకు అడ్డంగా నిర్మాణాలు, స్టెప్స్, డ్రైనేజ్‌లను ఆక్రమిం చడం, ముందుకు రేకులు వేసుకోవడం వంటి చేపట్టరాదన్నారు. అట్లు చేపడితే చర్యలు తీసుకోవడం జరుగుతుంది .పట్టణ సుందరీకరణ లో భాగంగా షాప్‌లకు ముందుభాగంలో పాత పట్టలు కట్టడం, తడికలు, పాత రేకులు ముందుకు పెట్టీ పట్టణ సుందరీకరణ దెబ్బ తీయరాదని ఆయన షాప్ యజమానుదారులకు తెలియజేశారు. బద్వేల్ మున్సిపాలిటీ పట్టణ సుందరీకరణలో భాగస్వాములై తమ షాపుల ముందు అక్రమంగా ఏవైనా నిర్మాణాలు చేపట్టివంటి స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీని పరిశీలించిన ఎంపీడీఓ



చెన్నూరు మేజర్‌న్యూస్ : చెన్నూరు మండలం వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో మంగళవారం ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీని సచివాలయ ఉద్యోగులు లబ్దిదారులకు అందించారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని బయనపల్లి సచివాలయ పరిధిలో అందిస్తున్న పెన్షన్స్ చెన్నూరు మండల ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు పరిశీలించి లబ్దిదారులకు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం వేళ ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలి

## రాజంపేట పార్లమెంట్ పాలఏకరి అధికార ప్రతినిధి బైగారి భారతి నాయుడు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు రాజంపేట పార్లమెంటు పాలఏకరి అధికార ప్రతినిధి బైగారి భారతి నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ 2024లో జరిగిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,మంత్రి నారా లోకేష్ సారధ్యంలో వైకాపాని ఘోరంగా ఓడించి అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చిందని చెప్పారు.కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి శుభాలు కలిగి,రైతులు పాడి పంటలతో తులతూగాలని కోరుకున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్ సుపరిపాలన అందించా లని, ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మదనపల్లి నియోజక వర్గం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలని బైగారి భారతి నాయుడు కోరారు.

# స్మశాన వాటికపై సబ్ కలెక్టరుకు ఫిర్యాదు



తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ బురుజు వద్ద స్మశాన వాటికకు ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొం టున్నారని టిడిపి నాయకులు పూల వెంకటరమణ, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, రెడ్డప్ప, శ్రీనివాసులు నాయుడు మంగళవారం సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్‌కు ఫిర్యాదు చేశారు. స్మశాన వాటిక స్థలం ఏర్పాటు పై గల సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ హరిప్రసాద్ ను అక్కడికక్కడే ఆదేశించారు. సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, తాసిల్దార్ హరిప్రసాద్ స్పందించిన తీరుపై టిడిపి నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# తంబళ్లపల్లె అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి

## దాసరిపల్లి జయచంద్రారెడ్డి

తంబళ్లపల్లె మేజర్ న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నిరంతరం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోటకొండ పంచాయతీలో స్థానిక వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామంలో టిడిపి నాయకులచే ఘన స్వాగతం లభించింది. కూటమి పాలనలో 4వేల పెన్షన్, మూడు సిలిండర్ల ఉచిత గ్యాస్, సిసి రోడ్లు, తారురోడ్ల నిర్మాణాలు, గోకుల నిర్మాణాలు, అన్న క్యాంటీన్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇలా అభివృద్ధి పనులు తో ప్రజలు స్వాగతిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మాట నిలుపు కుంటామని ధీమాగా చెప్పారు. ఆయన వెంట సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఏటీఎం గంగాధర్, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బిసిపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసీధర్‌నాయుడు, బేరి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి రాజేష్, బీసీ నాయకుడు గురుమూర్తి, రాసూరి రెడ్డప్ప, చెరువు సంఘం అధ్యక్షుడు చిన్న రెడ్డప్ప, లక్ష్మయ్య, పార్లమెంట్ బిసి సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్, రెడ్డికోట ఆదిరెడ్డి, జయరామిరెడ్డి, సంఘమిత్ర సోమశేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఏపీ ప్రజల జీవితాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగులు నింపుతున్నారని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప పేర్కొన్నారు.మంగళవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనల మేరకు నీరుగట్టువారిపల్లెలోని 33వ వార్డు పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సిద్ధప్ప మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ అందిస్తున్న ఏకైక నాయకుడు చంద్ర బాబు నాయుడు అన్నారు.ఒకటవ తేదీ సెలవు అయితే ఒక్కరోజు ముందు గానే 31వ తేదీ పెన్షన్లను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేన్నారు. డిసెంబర్ 31వ తేదీ లబ్ధిదారులకు పెన్షన్ అందజేసి నూతన సంవత్సర కానుక అందజేయడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో ప్రజలకు మరింత లబ్ధి చేకూర్చడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# పాత కక్షలతో భగ్గుమన్న తిమ్మాపురం గ్రామం



కె.వి పల్లి మేజర్ న్యూస్ కె.వి పల్లి మండలం, తిమ్మాపురం గ్రామం లో పాత కక్షలు బగ్గుమన్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణ చేలా రేగడంతో ఒక వర్గంలో ముగ్గురికి ఇంకో వర్గంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. 34 మందిపై కేసు నమోదు చేసి 30 మంది పోలీస్ సిబ్బందితో పికిటింగ్ నిర్వహిస్తున్నట్లు కలకడ సీఐ గురునాథ్ మరియు కె.వి పల్లి ఎస్సై చిన్న రెడ్డప్ప తెలిపారు. తిమ్మపురం గ్రామంలో ఎప్పటికప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నట్లు సీఐ గురునాథ్ తెలిపారు.

# అన్ని వర్గాలతో పార్టీ బలోపేతానికి కృషి

## భాజపామండలఅధ్యక్షుడు అస్మద్



రాజుపాళెం, మేజర్‌న్యూస్: పార్టీ ఆదేశానుసారం అన్ని వర్గాలను కలుపుకొని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాజుపాళెంబిజెపి పార్టీ మండల అధ్యక్షులు ముల్లా అస్మద్‌అన్నారు పార్టీలో క్రియాశీలక సభ్యులుగా ఉన్న వారిని మంగళవారం ప్రొద్దుటూరులో నియోజకవర్గ స్థాయిలో భాజపా పార్టీ ఎన్నికలను నిర్వహించారు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీరాజుపాళెం మండల అధ్యక్షులుగా ముల్లా అస్మద్ ను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పార్టీ క్రియాశీలక సభ్యులు ఆర్వో కోనేటి కృష్ణప్రదీప్ రెడ్డి సభ్యత్వ ప్రముక్ సి.వి జయలక్ష్మి అసెంబ్లీ కో కన్వీనర్ గౌరీశంకర్ పార్టీ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శులు సుబ్బారెడ్డి హరి నారాయణ జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి జిల్లా సభ్యత్వ ప్రముక్ శ్రీనాథ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## పాలకొండు రాజశేఖర్ రెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని ప్రజలు, యువత, రైతులు వారి వారి రంగాలలో కొత్త సంవత్సరంలో చేపట్టే అన్ని పనుల లో వారికి మంచి జరగాలని కోరుకుంటున్నట్లు టిడిపి మండల యువ నాయకుడు పాలకొండు రాజశేఖరరెడ్డి తెలిపారు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు ఈ సంవత్సరం మీకు కొత్త అనుభవాలను పంచుకోవాలని ప్రజ లందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరిసంపదలను కలిగి ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

# డీలర్ల నియామకానికి దరఖాస్తులు

## తహశీల్దార్ వెంకటేశ్వర్లు

రాజుపాళెం,మేజర్‌న్యూస్: మండలంలో ఖాళీగా ఉన్న చౌక దుకాణాల డీలరు నియామకానికి అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని తహశీల్దార్ జి వెంకటేశ్వర్లు తెలిపారు గోపాయ పల్లె (ఎస్.సి) గాదెగూడూరు (ఓసి మహిళలు) ఈడబ్ల్యూఎస్ టంగుటూరు-1 (బిసీ-సి మహిళలు) టంగుటూరు-2( ఓసి) వెలవలి (ఎస్.సీ) వాసుదేవపురం (ఎస్.సీ మహిళలు) కొర్రపాడు బి.సీ కాలనీ (ఎస్.సి) పర్లపాడు (ఓసి) పర్లపాడు(బి.సి-బి మహిళలు) రాజుపాళెం (ఓసి మహిళలు) ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు జనవరి 8వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు జనవరి 17వ తేదీన దరఖాస్తు చేసుకున్న వారికి రాత పరీక్ష నిర్వహిస్తారు అన్నారు

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## పాలకొండు రాజశేఖర్ రెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని ప్రజలు, యువత, రైతులు వారి వారి రంగాలలో కొత్త సంవత్సరంలో చేపట్టే అన్ని పనులలో వారికి మంచి జరగాలని కోరుకుంటున్నట్లు టిడిపి మండల యువ నాయకుడు పాలకొండు రాజశేఖరరెడ్డి తెలిపారు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సంవత్సరం మీకు కొత్త అనుభవాలను పంచుకోవాలని ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరిసంపదలను కలిగి ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు

# అట్లూరు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల ప్రజలకు ప్రముఖ క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్, బద్వేల్ నియోజకవర్గ టిడిపి నాయకులు మంచూరి సూర్యనారాయణ రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ టిడిపి నాయకులు అరవ శ్రీనివాసుల రెడ్డి లు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు, యువత గ తేడాది చేదు జ్ఞాపకాలకు వీడ్కోలు పలికి ఉన్నత ఆశయాలతో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టాలని మండలంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో ఆనందంగా గడపాలన్నారు గతం నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు నడిచినప్పుడే భవిష్యత్తు ఉంటుందని రేపటి రోజు మనదే అనే ఆశాభావంతో ముందడుగు వేయాలన్నారు ఈ కొత్త సంవత్సరంలో మండల ప్రజలు మరిన్ని సుఖసంతోషాలతో కలిగి ఉండాలని వారు ఆకాంక్షించారు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా నియోజకవర్గ మండల తెలుగు ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పత్రిక ముఖంగా తెలియజేస్తూ2025 ప్రతి ఇంటింటా ఆనందాలు కాంతులు వెల్లి విరియాలని అన్ని ప్రాంతాల అన్ని సామాజిక వర్గాలు వారికి దైవానుగ్రహం కలిగి నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి ఎటువంటి కష్టాలు లేకుండా భగవంతుడు ఆశీర్వదించాలని పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో మళ్లీ ముఖ్య మంత్రి అయ్యి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర వేడుక లాగా మళ్లీ జగనన్న అధికారంలోకి వస్తారని, ప్రతి ఒక్కరు సంబరాలు చేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, జగనన్న పాలిట రాష్ట్ర ప్రజలు భగవంతుడు ఉన్నాడు ఆశీర్వదిస్తారు తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



పులివెందుల, మేజర్‌న్యూస్ : జిల్లా ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా తెలియజేస్తూ ప్రజల ఆనందాల 2025 సంవత్సరం ప్రతి ఇంట నూతన సంవత్సరములు సుఖ సంతోషాలు, సంపద సమృద్ధి కావాలని ఆకాంక్షిస్తూ, కూటమి ప్రభుత్వ సహకారంతో కొన్ని నెలలలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే విధంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేస్తోందని, నూతన సంవత్సరంలో రాష్ట్ర జిల్లాల వారీగా మరియు నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు దీవెనలు చంద్రబాబుకు అందిస్తారని ఆశిస్తూ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# విలేకర్లకు స్వీట్స్ పంపిణీ

### వైసిపి మండల కన్వీనర్ బి.రవీంద్రారెడ్డి



తొండూరు, మేజర్‌న్యూస్ : ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసిపి మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రారెడ్డి మంగళవారం మండలంలోని మల్లెల గ్రామంలో తన స్వగృహంలో పత్రికా విలేకరులకు ముందస్తుగా ఒకరి నౌకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు్న అనంతరం పత్రికా విలేకరులకు స్వీట్ బాక్స్ లు పంపిణీ చేశారు్న కార్యక్రమంలో విలేకరులు శ్రీనువాసులు యాదవ్ సాక్షి కాసిం ఈనాడు భాస్కర రెడ్డి సాయంకాలం వాసుదేవ రెడ్డి జన ప్రగతి నాగేంద్ర ప్రభాత వార్త వాసుదేవ ఆచారి ఆంధ్రప్రభ పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి – సిపిఎం మండల కార్యదర్శి భైరప్రసాద్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని ఆర్టీసీ బస్టాండ్ ఆటో స్టాండ్ (సిఐటియుఅనుబంధం) నందు ఆటో డ్రైవర్లు, కార్మికులు, రైతులు, ప్రజలు సిపిఎం 12వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా పోరుమామిళ్ల సిపిఎం మండల కార్యదర్శి యన్.భైరవ ప్రసాద్ ,సిఐటియు మండల కార్యదర్శి చిన్నయ్య లు మాట్లాడుతూ కడప జిల్లాలో సిపిఎం 12వ జిల్లా మహాసభలు పెద్ద ఎత్తున రంగ రంగ వైభవంగా జరగబోతున్నాయని ఈ మహాసభలకు కడప జిల్లాలోని36 మండలాలకు చెందిన పార్టీ సభ్యులు సానుభూతిపరులు కార్మికులు, రైతులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని వారు పేర్కొన్నారు. నిత్యం సామాన్య ప్రజల బాగుకోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిజాయితీగా, నిస్వార్ధంగా పాటుపడుతూ రాష్ట్ర అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అనునిత్యం కృషి చేస్తుందని వారు తెలిపారు. రాష్ట్రం కరువు కోరల్లో చిక్కుకుపోయిందని విద్య, వైద్యం అంగట్లో సరుకులుగా మారాయి అన్నారు .విద్యుత్ చార్జీలు తడిసి మోపెడు అవుతున్నయన్నారు. తీవ్ర కరువు ప్రాంతమైన రాయలసీమలో రాష్ట్ర విభజన హామీ కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వారు అన్నారు. బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ కింద పిల్ల కాలువలు పూర్తిచేసి రైతులకు పొలాలకు నేరుగా నీటిని అందించాలని, అదేవిధంగా బ్రహ్మ సాగర్ నుండి పోరుమామిళ్ళకు త్రాగు సాగునీరు కల్పించాలని వారన్నారు. పోరుమామిళ్ల బద్వేల్ పెద్ద చెరువులకు అనుసంధానం చేసి డ్యాం ఏర్పాటు చేయాలన్నారు. పోరుమామిళ్లలో గతంలో ఉన్న పాల కేంద్రాన్ని పునరుద్ధరించి పాడిపరిశ్రమ రైతులకి ఆదాయం కల్పించాలన్నారు. అక్కల్ రెడ్డి పల్లె ప్రాంతంలో చక్కెర ఫ్యాక్టరీ సంబంధించిన స్థలము ఉందని మరల అక్కడే చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. పోరుమామిళ్లలో ముస్లిం ఆడబిడ్డల కొరకు ఉర్దూ ఇంటర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలన్నారు. పేద కుటుంబాలైనా వారు గత సంవత్సరాలగా ప్రభుత్వ భూముల్లో ఇల్లు వేసుకొని జీవనం చేసుకుంటూ ఉన్న ఆ కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వం పక్క గృహాలను మంజూరు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు వెంటనే నెరవేర్చాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని దినాలు కల్పిస్తూ, రోజుకు 600 రూపాయలు కూలి కల్పించాలని వారన్నారు. ఈ మహాసభలకు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గౌసియాభేగం గుండాల శ్రీనివాసులు ,ప్రసాదు సుందరయ్య ఆటో యూనియన్ నాయకులు ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్నయ్య, అభిరామ్, రామయ్య, శంకర్, గురవయ్య, సిఐటియు నాయకులు నారాయణ ఓబులమ్మ, దుర్గయ్య ప్రజలు రైతులు కార్మికులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను మంగళవారం జమ్మలమడుగు స్థానిక డిఎస్పి కార్యాలయంలో జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు చే ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ముందుగా జమ్మలమడుగు నియోజక వర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. ముందుగా ప్రజలు,యువత ఆలోచింపజేసే విధంగా వున్న క్యాలెండర్ ను ప్రతి సంవత్సరం రూపొందించడం అభినందించదగ్గ విషయమని వారికి నా అభినందనలు అన్నారు. రాబోవు నూతన సంవత్సరంలో యువత సన్మార్గం వైపు పయనించి సమాజానికి,కుటుంబానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుకుంటున్నాను అన్నారు. యువత చెడు అలవాట్లకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. తప్పుడు మార్గాల వైపు కాకుండా మంచి భవిష్యత్ కు బాటలు వేయాలని కోరుకుంటున్నాను అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి వీరణాల. శివకుమార్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువజన సంఘం పోరాటాలు, ఆందోళనే కాకుండా యువత ను ఆలోచింపజేసే కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు వంటికి కూడా రూపొందించడం జరుగుతుంది అన్నారు. అందరికీ నాణ్యమైన విద్యా,అందరికీ ఉపాధి అవకాశాలు కల్పనే డివైఎఫ్ఐ లక్ష్యం అన్నారు. ఆ లక్ష్యాల సాధన కోసం అనునిత్యం డివైఎఫ్ఐ పోరుబాట పడుతున్నది అన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి తులసిశ్వర్ యాదవ్,పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్,పట్టణ ఉపాధ్యక్షులు సుబహన్ పాల్గొన్నారు.

# దళితుల స్థలాలను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ ఆఫీస్ ఎదుట నిరసన




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: డిప్యూటీ తాసిల్దార్ నిజా ముద్దీన్ దళితుల సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చిన సిపిఎం పార్టీ కార్యదర్శి జి.ఏసుదాసు, పార్టీ కమిటీ సభ్యులు విజయ్ఏ, వినయ్ కుమార్ మాట్లాడుతూ దొమ్మర నంద్యాల గ్రామంలో కూటమి నాయకులు గత మూడు రోజుల నుండి దళితులను భయపెడుతూ వారి కున్న కాలి స్థలాలను కబ్జా చేయాలని గత మూడు రోజులుగా దళితులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఆర్డీవో స్పందించి సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నామన్నారు. ప్రస్తుతం దళితులు నివాసముం టున్న ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వా లని కోరారు. ఎక్కడ చూసినా దళితుల స్థలాలకు వారి భూములకు ఎసరు పెడుతున్నారు. కూటమి గ్రామ స్థాయి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం అనేక రకాల స్కీములు పెట్టి వారి అభివృద్ధి కోసం పాటుపడుతుంటే గ్రామ స్థాయి నాయకులు మాత్రం ప్రభుత్వానికి అధికార నాయకులకు చెడ్డపే రు తెస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా లోకల్ నాయకులు మురికి నీరు పోయే పెద్ద కాలువలు. మైనార్టీల స్మశానాలను సైతం వదలకుండా కబ్జాలకు పాల్పడు తున్నారు. ఆర్డీవో స్థానిక అధికారులు స్పందించి దళితులకు న్యాయం చేయాలని కోరారు అధికారులు స్పందించని ఎడల కలెక్టరేట్ ముట్టడికి కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ నిరసనలో ఓబులేసు, నరసింహ,నారాయుడు,లక్ష్మీదేవి,బుజ్జిత,ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

### రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా



పులివెందుల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు పులివెందుల పట్టణ ప్రజలకు ప్రజా ప్రతినిధులకు నాయకులకు అధికారులకు మైనారిటీ సోదర సోదరీమణులకు శ్రేయోభిలాషులకు అభిమానులకు పాత్రికేయులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 సంవత్సరం కలిగించిన బాధలు కష్టాలు, నష్టాలు అన్నింటిని ఈ కొత్త సంవత్సరంలో అధిగమించి మీ ఇంటిల్లిపాది సుఖ సంతోషాలను ఆరోగ్య ఐశ్వర్యాలను విజయాలను ప్రతి ఒక్కరూ అందుకోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ నూతన సంవత్సర వేడుకలు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంతోషంగా సంబరాలు జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరణ



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని శ్రీకృష్ణదేవ రాయ బలిజ సంఘం కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆ సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ఆవిష్కరించారు. ఆయన తోపాటు అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, శ్రీరంగనాథ ఆలయ మాజీ చైర్మన్ యార్య వెంకటసుబ్బయ్యలతోపాటు బలిజ సంఘ పెద్దలు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ దేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్లను రూపొందించి అందులో సంఘీయులకు సంబంధించిన వివరాలను పొందుపరచడం, పంచాంగ రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ సోపాల వీరా, ప్రధాన కార్యదర్శి రాచనేని %×% ఆంజనేయులు, కడియాల జనార్ధన్. శ్రీరామ్, బత్తిన నాగశేఖర్, వెంకటనారాయణ, సాగర్ బాబు, దరిమిశెట్టి బాబు, అల్లం చిన్నరంగనాయకులు, సాయి, శేషు, చలపతి, వెంకటేష్, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : 2025 నూతన సంవత్సరం బద్వేల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆనందాల సంవత్సరం కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 2025లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అభిలషించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని, ఆ దిశగా అందరూ ముందుకు సాగాలని తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని తెలిపారు.

# పాఠశాల వార్షికోత్సవానికి ఆహ్వానం



తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరు మండల పరిధిలోని తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని ఈ నెల 31న నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆరేళ్ల కిందట 200 లోపు ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 365కి చేరిందన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులను ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పులివెందులలో రారా సాహిత్య వేదిక ఏర్పాటు



పులివెందుల మేజర్‌న్యూస్ :పులివెందుల పరిధిలో రారా సాహిత్య వేదిక ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ట్రెజరర్ మరక సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ వేదిక అధ్యక్షులుగా వివి కొండారెడ్డి కార్యదర్శిగా రాజేశ్వర్ రెడ్డిలను ఎన్నుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మరక సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రారా అనగా రాచమల్లు రామచంద్రారెడ్డి అని, ఆయన సొంత ఊరు సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామం అని వెల్లడించారు. .సాహిత్య వినీలాకాశంలో రారా కు ఒక గొప్ప స్థానం ఉందన్నారు. ఈ ప్రాంత వాసిగా ఆయన పేరు మీదుగా ఈ సాహిత్య వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈయన తెలుగు సాహిత్యం లో క్రూర విమర్శకుడిగా శ్రీశ్రీ చేత పిలువ బడ్డారన్నారు. సవ్యచాచి, సంవేదన పత్రికలు అనే పత్రికలను రారా నిర్వహించారన్నారు. తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి సమీప బంధువు అని ఆయన తెలిపారు. ఈనాడు దిన పత్రికలో కూడా పనిచేశారన్నారు. మాస్కో లో 7ఏండ్ల అక్కడ వుండి చాల పుస్తకాలు తెలుగు భాష లోకి అనువదించారు. ఆయన పేరు మీద ఏర్పడిన ఈ సాహిత్య వేదిక ద్వారా పలువురు కవులను, సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావడం ముఖ్య ఉద్దేశం అన్నారు.

# సుఖ సంతోషాలతో వేడుకలు జరుపుకోవాలి

### నల్లేరు విశ్వనాథ్ రెడ్డి



పోరుమామిళ్ల,మేజర్ న్యూస్ : బద్వేలు నియోజకవర్గ ప్రజలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరు 2025 నూతన సంవత్సరాన్ని పాడి పంటలతో, సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరం మంచి మార్గంలో, మంచి నడవడికతో మెలగాలన్నారు.

# ఎస్ఎఫ్ఐ 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ 55 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పోరుమామిళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలో జడ్పీ ఉన్నత పాఠశాల లో ఘనంగా జరిగాయి. ఎస్ఎఫ్ఐ జండా ను మండల అధ్యక్షులు చారి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చారీ మాట్లాడుతూ 55 ఏళ్లలో విద్యార్థి సమస్యల మీద అనుక్షణం పోరాటాలు ఎస్ఎఫ్ఐ చేస్తోందని తెలిపారు. విద్యార్థి ఉద్యమ పోరాటాలలో అనేకమంది ఎస్ఎఫ్ఐ నాయకులు అసువులు బాసారని తెలిపారు. భారత రాజ్యాంగ విలువల ప్రకారం ప్రతి ఒక్కరికి విద్య అందే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం దేశంలో విద్య కాశాయికరణ, ప్రైవేటీకరణ జరుగుతోందని కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం విద్యా విధానాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని మండిపడ్డారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి ఉచితంగా విద్య అందించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేటీకరణ ముసుగులో కార్పోరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా పర్మిషన్లు ఇచ్చి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నాయన్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇది చాలదన్నట్టు అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని విద్యని వ్యాపారకేంద్రాలుగా మలుచుతున్నారని మండిపడ్డారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి విద్య, నాణ్యమైన భోజన సదుపాయం కల్పించేంతవరకు ఎస్ఎఫ్ఐ అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వంశీ, కౌశిక్, ప్రణయ్ బాలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం శాసన సభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా కడప జిల్లా ప్రజలకు ముఖ్యంగా కమలాపురం నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరం 2025 ఆరంభం సందర్భంగా వేడుకలను ప్రశాంతంగా,ఆనందంగా, ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జరుపుకోవలసిందిగా, మద్యంసేవించి వాహనాలు నడుపొద్దని యువతకు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఉద్బోధించారు.కొత్త ఆలోచనలు,ఆకాంక్షలు,సుస్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణ,నిబద్ధత,పట్టుదలతో ముందుకు సాగుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని యువతను కోరారు.సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కొత్త సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాడి పంటలతో తలతూగాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ఆకాంక్షించారు.

# వికాస్ స్కూల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

చింతకొమ్మదిన్నె : మేజర్ న్యూస్, స్థానిక భగత్ సింగ్ నగర్ లో ఉన్న శ్రీ దిన్నె పాటి బసిరెడ్డి వికాస్ స్కూల్ నందు నూతన 2025 సంవత్సరానికి ఘన స్వాగతం పలుకుతూ విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా దిన్నె పాటి బసిరెడ్డి వికాస్ స్కూల్ అధినేత బసిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాత చేతు జ్ఞాపకాలను వదిలి,కొత్త సంవత్సరంలో విద్యార్థులు తిరుగులేని విజయాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు, అనంతరం విద్యార్థులకు ఆట, పాటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు,విద్యార్థిని విద్యార్థులు చేసిన డాన్స్ లు విపరీతంగా ఆకట్టుకున్నాయి,ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బసిరెడ్డి శివ కళ,రసూల్ పల్లి సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాయులు హసీనా, సబిహా,ప్రియాంక,వసు,మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వేముల మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



వేముల మేజర్ న్యూస్::ఃనూతన సంవత్సరం 2025 ప్రజలందరికీ ఆనందాల సంవత్సరం కావాలని వేముల మండలం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆకాంక్షించారు. వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మంగళవారం ఉదయం మాట్లాడుతూ ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో ప్రతి ఒక్కరికీ 2025లో దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని అభిలషించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని, ఆ దిశగా అందరూ ముందుకు నడవాలని తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, రైతులు పాడి పరిశ్రమ లతో, సంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటున్నానని వారు పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త సంవత్సరం ప్రేరణనిస్తుందని తెలిపారు.వేముల మండలం లోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో పాడి పరిశ్రమ లతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

## కొత్త భవనంలోకి ఎస్బిఐ బ్రాంచ్ ఆఫీస్




యర్రగుంట్ల మేజర్ న్యూస్ : పట్టణంలో పొద్దుటూరు రోడ్డు లో గల ఎస్బిఐ బ్యాంకు బ్రాంచ్ ఆఫీసును కడప రోడ్డులోని టీటీడీ కల్యాణ మండపం సమీపంలో నూతన భవనంలోనికి బ్రాంచ్ ఆఫీసును ఎస్బిఐ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథులుగా ఏవో కర్నూల్ దినేష్ గులాటి, రీజినల్ మేనేజర్ శ్రీ వాణి కిషోర్ కుమార్ పాల్గొన్నారు. బ్రాంచ్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ రామారావు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఈ బ్రాంచ్ నందు మహిళా సంఘాల గ్రూపులకు రుణాలు అందించడంలో మొదటి స్థానంలో ఉన్నయన్నారు.3 కోట్ల 45 లక్షలు రుణాలు మహిళా సంఘాల గ్రూపులకు అందించినట్లు తెలిపారు .స్వయం సిద్ద నారి సంఘం కింద సహాయక సంఘ గ్రూపులలో 40 గ్రూపుల వరకు రుణాలు తీసుకున్నారని, 10 గ్రూపుల వరకు రుణాలు ఉన్నాయని, వీటితోపాటు గృహ రుణాలు ఉద్యోగులకు వ్యక్తిగత రుణాలు, వీటితోపాటు వ్యాపారస్తులకు అభివృద్ధి చేసుకొనుటకు రుణాలు మంజూరు చేయటం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిఎం కోరారు. ఈ కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. వ్యక్తిగత భీమా క్రింద 136 పాలసీలు పూర్తి చేసినందుకు వారిని అభినందించారు. వెయ్యి రూపాయల పాలసీతో దాదాపు 20 లక్షల వరకు బీమా పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి కిషోర్, కస్టమర్లు ప్రజలు మహిళా గ్రూపు సంఘాలు పాల్గొన్నారు.

## సైకాలజి పరిశోధకురాలు ఝాన్సీ రాణికి వైవియు డాక్టరేట్

### వై వి యు వి సి ఆచార్య కె. క్రిష్ణారెడ్డి



ఎడ్యుకేషన్ కడప మేజర్ న్యూస్ : యోగివేమన యూనివర్సిటీ సైకాలజీ శాఖ స్కాలర్ ఎం. ఝాన్సీ రాణి కి డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈమె మనో విజ్ఞాన శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డాక్టర్ కె. లలిత పర్యవేక్షణలో " కాగ్నిటివ్స్ స్టిములేషన్ అమాంగ్ ఓల్డర్ పీపుల్ విత్ నార్మల్ కాగ్నిటివ్ ఫంక్షన్ అండ్ మైల్డ్ కాగ్నేటివ్ ఇంపైర్మెంట్ ఎఫికసి ఆఫ్ కాగ్నిటివ్స్ స్టిములేషన్ థెరఫీ" అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని వైవియుకు సమర్పించారు. నిపుణుల బృందం పరిశోధన గ్రంథాన్ని అధ్యయనం చేసి డాక్టరేట్ అర్హత ఉన్నట్లు ప్రకటించారు వైవీయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కె.ఎస్.వి. కృష్ణారావు నోటిఫికేషన్ జారీ చేశారు. ఝాన్సీ రాణి రాసిన పరిశోధన పత్రాలు స్కోపస్, యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ (యూజీసీ) కేర్ లిస్ట్ లోని జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.ఈమె విజయవాడ గన్నవరంలోని డా. పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ లో క్లినికల్ సైకాలజిస్ట్ గా పనిచేస్తున్నారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా ఝాన్సీ రాణి ని వైవియూ వీసీ ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి, కులసచివుల ఆచార్య పుత్త పద్మ, సైకాలజీ శాఖ విభాగాధిపతి డా.వి.లాజర్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని సిపిఐ డిమాండ్

### ఆర్ అండ్ బి అధికారులు మా కలసపాడు బ్రిడ్జి సమస్యను పట్టించుకోండి సీపీఐ




కలసపాడు మేజర్ న్యూస్ : : గిద్దలూరు పోరుమామిళ్ల ప్రధాన రహదారిలో సగిలేరు పైన ఉన్న బ్రిడ్జి కూలిపోవుటకు సిద్ధంగా ఉన్నదని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ,సిపిఐ మండల కార్యదర్శి సునీల్, మండల నాయకులు రమణ రెడ్డి, నరసయ్య భాష ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మా బ్రిడ్జి సమస్యను త్వరగా పూర్తిచేసి ప్రయాణికులు ఇబ్బంది కలిగించవద్దని విలేకరుల సమావేశంలో వారు ఆవేదన చెందారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మస్తాన్ సునీల్ మాట్లాడుతూ ప్రతినిత్యం వందల వాహనాలు కలసపాడు బ్రిడ్జి పైన వెళ్లే పరిస్థితి అయితే ఈ బిర్జి ఎప్పుడు కూలిపోతుందో, ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి, ఉన్నదని, ఈ బ్రిడ్జి పైన నుంచి గిద్దలూరు కర్నూలు హైదరాబాదుకు అధిక సంఖ్యలో వాహనాలు వెళ్లే పరిస్థితి, అలాంటి బ్రిడ్జి నీ అధికారులు ఎందుకు ఆలోచన చేయడం లేదు, అర్థం కాని పరిస్థితిలో అధికారులు ఉన్నారని వారు అన్నారు బ్రిడ్జి కూలిపోతే ఒక్క వాహనం కూడా అవతలికి వెళ్లేందుకు రహదారి లేని పరిస్థితి బ్రిడ్జి కిందికి 30 అడుగుల లోతు ఉన్నందున ఏ ఒక్క వాహనం కూడా వెళ్లలేని పరిస్థితి అందువలన జిల్లా ఉన్నతాధికారులు ఆర్ అండ్ బి అధికారులు బిర్జి సమస్యను గుర్తించి, పనులు ప్రారంభించాలని తెలియజేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ ఒక్క రోడ్డు కూడా గుంతలు ఉండకూడదుఅని, ప్రజలకు సమస్య రాకూడదని అధికారులకు తెలియజేసినప్పటికీ కలసపాడు బ్రిడ్జి అధికారులకు కనపడలేదా అని సిపిఐ నాయకులు వాపోతున్నారు లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిపిఐ నాయకులు అన్నారు

## జగన్ ! నీ సాక్షి పత్రికను,సాక్షి టివి నీ తెలుగు మాధ్యమంలో రద్దు చేసి ఇంగ్లీష్ మాధ్యమంలో నడుపు

### రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి. డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లి మేజర్ న్యూస్:ఆంగ్లేయుడైన, విదేశీయుడైన సర్ సి పి బ్రౌన్ తెలుగు నేర్చుకొని,తెలుగు నిఘంటువును రచించి తెలుగు భాషోద్ధారకుడుగా, తెలుగు సూరీడుగా ప్రకాసిస్తే తెలుగు వాడైన జగన్ రెడ్డి తెలుగు భాషా విధ్వంశకుడుగా తయారు కావడం శోచనీయం. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గతం లో జగన్ ప్రభుత్వం జీవో 85 జారీచేయడం ఒక చారిత్రిక తప్పిదం. ఆ జీవో ను టిడిపి కూటమి ప్రభుత్వం రద్దు చేయక పోవడం గర్హనీయం. జగన్ కు తెలుగు భాష మీద అంత ద్వేషం, ఇంగ్లీష్ పట్ల అంత మోజు వుంటే తాను నడుపుతున్న సాక్షి దిన పత్రికను,సాక్షి టివి చానల్ ను తెలుగు మాధ్యమం లో రద్దు చేసి ఇంగ్లీష్ మాధ్యమం లో నడపాలి.తన వ్యాపారానికి, సొంత డబ్బా కొట్టుకునేదానికి తెలుగు భాష కావాలి. కానీ తెలుగు బాలబాలికలకు మాత్రం తెలుగు భాష వద్దా?ఇదేమి లాజిక్కు?.జగన్ తన నియోజక వర్గ ప్రజలతో,రాష్ట్ర ప్రజలతో తెలుగు లో మాట్లాడకుండా ఇంగ్లీష్ లో మాట్లాడాలి. అప్పుడు తెలుస్తుంది తెలుగు భాష అవసరమేమిటో! తెలుగు ప్రజలు తరిమి కొడతారు. అయినా తెలుగు మాధ్యమం లో చదివిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇంగ్లీష్ లో పాఠాలు చెప్పడమేమిటి? విదేశాలలో ఉద్యోగాలు పొందేది 0.1 శాతం మాత్రమే. వారి కోసమని 99.90 శాతం విద్యార్థులను తెలుగు భాషకు దూరం చేయడం భావ్యమా? రాబోవు రోజుల్లో ఆ 0.1శాతం విదేశీ ఉద్యోగాలు కూడా రావు.ఇప్పటికే అక్కడ వున్న వాళ్ళని వెనక్కి పంపించే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.ఎండ మావిలో నీళ్ళు చూచి ముంత ఒలక బోసుకున్నట్లుంది. ప్రపంచం లో ప్రతి దేశం, దేశం లో ప్రతి రాష్ట్రం పాఠశాల విద్యను తమ తమ మాతృ భాష లోనే బోధిస్తున్నాయి. అమెరికా,రష్యా,చైనా,జపాన్,జర్మనీ తదితర అభివృద్ధి చెందిన దేశాలన్నీ మాతృ భాషలోనే పాఠశాల విద్యను బోధిస్తున్నాయి.నాటు కోడికి, ఫారం కోడికి, 23 క్యారెట్ల బంగారానికి, రోల్డ్ గోల్డుకు , తల్లి పాలకు,పోతపాలకు ఎంత తేడా వుంటుందో మాత్రు భాషకు,పరాయి భాషకు అంత తేడా వుంటుంది.మాత్రు భాష కన్ను అయితే పరాయి భాష కంటి అద్దాల వంటివి. కన్ను వుంటే కంటి అద్దాలకు విలువ వుంటుంది.అలాగే మాతృ భాషలో ప్రావీణ్యం వుంటే ఎన్ని భాష లైన నేర్చుకోవచ్చు. జాతిపిత మహాత్ముడు,విశ్వ కవి రవీంద్రుడు,రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం. వీళ్ళందరూ కూడా పాఠశాల విద్యను మాత్రు భాషలో బోధించమని చెప్పారు. విద్యా హక్కు చట్టం,జాతీయ విద్యా విధానం,యునెస్కో, ఐక్య రాజ్య సమితి,భారత రాజ్యాంగం లో 350 అధికరణ అన్నీ కూడా ప్రాథమిక విద్యను మాతృ భాషలోనే బోధించాలని చెప్పాయి. నోబుల్ ప్రైజ్ గ్రహీతలలో 99 శాతం మంది మాతృ భాషలో చదువుకున్న వారే.కాబట్టి ఇప్పటికైనా జగన్ తెలుగు బాష మీద ద్వేషం, ఇంగ్లీష్ భాష మీద మోజు తగ్గించుకోవాలని సూచన.

